# బీఆర్‌ఎస్‌లో చేరికలు



తలమడుగు : రుయ్యాడిలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

తలమడుగు, అక్టోబర్ 12 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. పల్లి(కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, భూమారెడ్డి, గంధం భూమారెడ్డితో పాటు దాదాపు 50 మంది కార్యకర్తలు, అలాగే ఉమ్రి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పెందూర్ మాధవ్ రావ్ ఆధ్వర్యంలో 150 మంది, రైతుబంధు మండలాధ్యక్షుడు గోక జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో రుయ్యాడి గ్రామానికి చెందిన మహిళలు, వివిధ పార్టీల కార్యకర్తలు దాదాపు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం కరుణాకర్ రెడ్డి, అభిరాం రెడ్డి, అసం రవీందర్, చంటి, గోక జీవన్ రెడ్డి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, బాదురి నర్సిములు, జువ్వక నర్సిములు, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

### మహిళల సంక్షేమానికి కృషి

తాంసి, అక్టోబర్ 12 : మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ల పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సతీశ్, బుదాబాయి పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 12 : రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. పట్టణంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధికి ముందుకెళ్లాలంటే బీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు జాన్సన్ నాయక్‌ను శాలువాలతో సన్మానించి బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు ఉన్నారు.



ఖానాపూ ర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు



మోహన్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

## అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి అల్లోల

సారంగాపూర్, సెప్టెంబర్ 12 : మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు కొరిపెల్లి రాజేశ్వర్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం బాధిత ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియాల్లో పాల్గొన్నారు. శ్మశాన వాటిక వరకు కాలినడకన వెళ్లి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా రైతుబంధు సమితి కో–ఆర్డినేటర్ నల్లా వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీలు అట్ల మహిపాల్‌రెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఆలూర్ సొసైటీ చైర్మన్ మానిక్‌రెడ్డి, అడెల్లి ఆల య కమిటీ చైర్మన్ అయిటి చందు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు రాజ్ మహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, పాతాని భూమేశ్, కరుణాసాగర్‌రెడ్డి, లింగారెడ్డి, రాజు, లక్యా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ యువ నాయకుడు గౌతంరెడ్డి

సోన్, అక్టోబర్ 12 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని బీఆర్‌ఎస్ యువ నాయకుడు అల్లోల గౌతంరెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు సిద్దులకుంట, లోకల్‌వెల్మల్, గాంధీనగర్, కూచన్‌పెల్లి, కడ్తాల్ గ్రామాల్లోని ముఖ్య నాయకులతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ పథకాలను వివరించాలన్నారు. మంత్రి పీఏ శ్రీనివాస్, సోన్ బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మహేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కన్వీనర్లు, ఉప సర్పంచ్‌లతో పాటు మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల నియమావళి

- ముమ్మరంగా చెక్‌పోస్టుల తనిఖీలు
- పెద్ద ఎత్తున మద్యం పట్టివేత
- అప్రమత్తంగా ఉండాలని సూచన



ఇచ్చోడ: పట్టుకున్న మద్యం, నిందితులతో సీఐ, ఎస్ఐ

ఇచ్చోడ, అక్టోబర్ 12 : అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలకేంద్రంతో పాటు బోరిగామ, జామిడిలోని పలు బెల్ట్ షాపులపై గురువారం దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి ప్రకారం ఇచ్చోడలోని పలు షాపులతో పాటు గ్రామాల్లో సోదాలు చేసి రూ.లక్షా 96 వేల విలువైన అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిర్వాహకులు నరల రాజేశ్వర్, టేకం సుభాష్, నర్సయ్యా, సుభాష్, రాంచందర్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. ఇచ్చోడ ఎస్ఐ నరేశ్, రైటర్ దత్తాత్రి, పోలీసులు పాల్గొన్నారు.

### చెక్‌పోస్టులు తనిఖీ

ఎదులాపురం, అక్టోబర్12: ఆదిలాబాద్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పిప్పర్‌వాడ, ఇచ్చోడ ప్రోహిబిషన్ స్టేషన్ పరిధిలో గణ్‌పూర్‌లోని చెక్‌పోస్టులను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. హిమాశ్రీ గురువారం తనిఖీ చేశారు. సిబ్బందితో కలిసి వాహనాలను క్షణంగా పరిశీలించారు. అక్రమ మద్యం , గంజాయి రవాణాను అరికట్టాలని సిబ్బందికి సూచించారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ సీహెచ్ శ్రీనివాస్ ,చెక్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

### తహసీల్దార్ ఎదుట బైండోవర్

అక్రమంగా మద్యం విక్రయించిన సిరిపుర్వార్ శ్రీనివాస్, భీమనవేని శ్రీకాంత్‌ను గురువారం రూరల్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మళ్లీ విక్రయిస్తే రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు.

### మస్కాపూర్‌లో మద్యం పట్టివేత

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 11 : మండలంలోని మస్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సీఎంరావు గార్డెన్ పక్కన గల ఓ దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని ఎస్ఐ లింబాద్రి తన బృందంతో కలిసి పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదుచేశారు. మద్యం విలువ సుమారు రూ. 11860 ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీస్ సిబ్బంది మోహన్ పాల్గొన్నారు.

### కుంటాల మండలకేంద్రంలో..

కుంటాల, అక్టోబర్, 12: మండలకేంద్రంలోని హోటళ్లలో భైంసా గ్రామీణ సీఐ నైలు ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు చేపట్టారు. రెండు హోటళ్లలో రూ. 9200 విలువ గల 12 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఏఎస్ఐలు దేవురావు, రాందాస్, సిబ్బంది ఉన్నారు.

### మహారాష్ట్ర చెక్‌పోస్టు తనిఖీ

భైంసారూరల్ సీఐ నైలు మహారాష్ట్ర సరిహద్దులో గల దౌనెల్లి తండా చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బంది సహకారంతో సరిహద్దులో వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 కు ఫోన్ చేయాలని కోరారు. ఎన్నికల నియమావళిని పాటించాలని కోరారు.

### బెల్ట్ షాపులపై దాడులు

బజాహత్నూర్, అక్టోబర్12 : మండలంలోని దేగామా, పిప్పిరి, గిర్నూర్, చందునాయక్‌తండాల్లోని బెల్ట్‌షాపులపై బోథ్ సీఐ భీమేశ్, ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో దాడులు నిర్వహించనున్నట్లు సీఐ పేర్కొన్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### సరిహద్దులో అప్రమత్తంగా ఉండాలి..

భీంపూర్,అక్టోబర్12 : మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలో అప్రమత్తంగా ఉండాలని బోథ్ నోడల్ ఆఫీసర్, ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. గురువారం సాయంత్రం భీంపూర్ మండలం సరిహద్దు కరంజి(టీ) చెక్‌పోస్టును తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. తర్వాత స్థానికులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారు ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహారాష్ట్ర నుంచి దేశీదారు అక్రమ రవాణా కాకుండా చూడాలన్నారు. నిరంతరం వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఐ లాల్‌సింగ్ నాయక్ , ఎస్‌బీ సిబ్బంది ఉన్నారు.



భీంపూర్ : కరంజిలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్



ఎదులాపురం : వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. హిమశ్రీ